**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.31.12.2018.**

# 2018వ సంవత్సరంలో మహిళలపై నేరాలు నియంత్రణ

2018వ సంవత్సరంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో మహిళలపై నేరాలు చాలా విభాగాలలో తగ్గాయి. ముఖ్యంగా సైబర్ నేరాలు, అత్యాచార కేసులు, అసభ్యకర ప్రవర్తన వంటి కేసులు గణనీయంగా తగ్గాయి. కానీ భార్య భర్తల వివాదాల కారణంగా వేధింపుల కేసులలో కొంత పెరుగుదల కనిపించింది.

| CRIME HEAD | 2013 | 2014 | 2015 | 2016 | 2017 | 2018 | Diff 2017-18 | | Increase/ Decrease % |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **HARASSMENT** | 1241 | 650 | 196 | 422 | 472 | 530 | **+** | **58** | **12** |

కొన్ని సందర్భాలలో 354 ఐ.పి.సి, తప్పుడు కేసులు కూడా రిపోర్టు ఇవ్వడం జరిగింది. వీటిని కూడా తగ్గించడానికి ఇటీవల చేరువ నేర నియంత్రణ అవగాహనా వాహనం మరియు మహిళా శక్తి టీములు వాటి ద్వారా అవగాహన కల్పిస్తున్నాము.

మహిళలలో మరింత చైతన్యం పెరిగి ఇంతకు ముందు కంటే ఇప్పుడు పోలీసు స్టేషన్‌కు నిర్భయంగా వచ్చి ఫిర్యాదులు ఇవ్వగలుగుతున్నారు. తద్వారా మహిళలపై నేరాలలో పెరుగుదల కనిపించింది.

మహిళా మిత్ర మరియు మహిళా రక్షణ కార్యక్రమాల ద్వారా మహిళలపై నేరాలకు పాల్పడే ఆకతాయిలకు కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిసున్నాము.

అయినప్పటికి మహిళలపై నేరాల విభాగంలో ఈ సంవత్సరము నమోదైన కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి లోక్ అదాలత్ ద్వారా కూడా మరిన్ని కేసులను పరిష్కరించి సత్వర న్యాయం చేకూర్చగలిగాం.

రాబోయే సంవత్సరంలో మహిళా భద్రతే ప్రాధాన్యతగా విజయవాడ పోలీసు పనిచేసి మహిళలకు మరింత భద్రత కల్పించి వారిపై జరిగే దాడులను నియంత్రించాలని ప్రణాళికా బద్ధంగా కృషి చేయడం జరుగుతుంది.

---xx---